**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 29.07.2018.**

# వంటపని చేస్తూ యజమానుల ఇంట్లోనే దొంగతనానికి పాల్పడిన ఇద్దరు మహిళా నేరస్థులు అరెస్ట్

*వారి వద్ద నుండి దొంగతనానికి పాల్పడిన రెండు కేసులలో రూ.2.50 లక్షల విలువ చేసే నగదు మరియు బంగారు ఆభరణాలు స్వాధీనం*

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తులు, పాత నేరస్థుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.29.07.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, జమ్మిచెట్టు సెంటర్, పెట్రోల్ బంక్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక మహిళను మరియు విజయవాడ, వన్‌టౌన్, శివాలయం వీధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న పాత మహిళా నేరస్థురాలిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో వీరిద్దరు వేరు వేరుగా మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి ఎల్.ఐ.సి కాలనీలో పని చేస్తున్న యజమాని ఇంటిలో నగదు దొంగతనం మరియు పటమట పోలీస్‌స్టేషన్ పరిధి క్రిష్ణా నగర్‌లో పని చేస్తున్న యజమాని ఇంటిలో కప్ బోర్డులో పెట్టినటువంటి హ్యాండ్ బ్యాగ్‌ను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వారిద్దరిని వేరు వేరుగా అరెస్ట్ చేసి, వారివద్ద నుండి సుమారు రూ.2.50 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు మరియు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు:</u>**

విచారణలో..విజయవాడ, గన్నవరం, సూరంపల్లికి చెందిన ఒక మహిళ 10వ తరగతి వరకు చదువుకుని, ఆతరువాత చదువు మానివేసి విజయవాడ అమ్మా కళ్యానమండపం సమీపంలో ఆమె బంధువు ద్వారా తెలిసిన వాళ్ళ ఇళ్ళలో వంటపనులు చేస్తూండగా ఆమె తన సంపాదనతో విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి తాను సంపాదించిన సంపాదన తన విలాసాలకు, జల్సాలకు సరిపోక తేలికగా డబ్బులు సంపాదిచాలని, ఈ క్రమంలో ఆమె వంట పని చేస్తున్న మొగల్‌రాజపురం, ఎల్.ఐ.సి కాలనీ, హిల్ వీవ్ అపార్ట్‌మెంట్‌లోని ఒక ఇంటిలో యజమానికి అనుమానం రాకుండా ఇంటిలోని నగదును ఐదు సార్లుగా రూ.50 వేలు నగదును దొంగతనం చేయడం జరిగింది.

**<u>పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు:</u>**

విచారణలో..విజయవాడ, పటమట, అయ్యప్పనగర్‌కు చెందిన మహిళ 7వ తరగతి వరకు చదువుకున్నది, తన భర్త చనిపోవడం వలన ఇళ్ళల్లో వంటపనులు చేస్తూ జీవిస్తుండగా, సుమారు 3 సంవత్సరాల క్రితం పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎ.టి.ఎమ్ ద్వారా నగదును దొంగిలించిన కేసులో అరెస్టు చేయగా ప్రస్తుతం కోర్టు వాయదాలకు వెళ్ళుతున్నది. ప్రస్తుతం అనారోగ్యం సరిగ్గా లేక వంట పనిద్వారా తాను సంపాదించిన సంపాదన తన కుటుంబ పోషణకు సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని, ఈ క్రమంలో తన పాత నేర ప్రవృత్తిని మానక తేలికగా డబ్బులు సంపాదించాలని తాను వంట పనిచేస్తున్న పటమట, క్రిష్ణా నగర్‌లోని యజమాని ఇంటిలో ఎవరికీ అనుమానం రాకుండా కబ్‌బోర్టులో పెట్టినటువంటి సుమారు రూ.2 లక్షల విలువ చేసే 82 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు నగదును దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో బాధితులు మాచవరం, పటమట పోలీస్‌స్టేషన్‌లలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది. 29.07.18న విజయవాడ, జమ్మిచెట్టు సెంటర్, పెట్రోల్ బంక్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక మహిళను మరియు విజయవాడ, వన్‌టౌన్, శివాలయం వీధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న పాత మహిళా నేరస్థురాలిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.2.50 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు మరియు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--